సాక్షి విజయనగరం

శనివారం ׀ 27 ׀ ఆగస్టు ׀ 2022



'సంక్షేమ' సంతోషం

బొండపల్లి: తమకు సంక్షేమ పథకాలు అందుతున్నాయంటూ గరుడుబిల్లిలో నివసిస్తున్న ఒడిశా, తమిళ నాడు రాష్ట్రాలకు చెందిన క్వారీ కార్మికులు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య వద్ద శుక్రవారం సంతోషం వ్యక్తం చేశారు. సీఎం మేలు మరచిపోలేమని చెప్పారు. తమ 32 కుటుంబాలకు ఇళ్లు కూడా మంజూరయ్యాన్నారు.



పెట్టుబడి తక్కువ.. ఆదాయం ఎక్కువ

సంప్రదాయ పంటల నుంచి ఆర్థికంగా పురోగతి సాధించే దిశగా జిల్లాలోని రైతులు ఉద్యానబాట పడుతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చే ఉద్యానపంటల సాగు కోనం ఆలోచన చేస్తున్నారు.

- 8లో

నేడు జెడ్పీ సమావేశం

విజయనగరం గంటస్తంభం: జెడ్పీ సర్వసభ్య సమావేశం శనివారం జరగనుంది. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు అంశాలను చర్చించనున్నారు. రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు హాజరుకానున్నారు. అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా పూర్తి సమాచారంతో హాజరుకావాలని జెడ్పీ సీఈఓ అశోక్‌కుమార్ కోరారు.

న్యూస్‌రీల్

నేడు జిల్లాకు మంత్రి బొత్స రాక

విజయనగరం అర్బన్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విజయనగరం జిల్లాకు శనివారం రానున్నారు. ఉదయం 6 గంటలకు మంత్రి నగరానికి చేరకొని 9.30 గంటలకు నగరంలోని కుమ్మరివీధి కొత్తపేట ప్రాంతంలోని స్వామి వివేకానంద మున్సిపల్ ప్రాథమిక పాఠశాల అదనపు భవనాలను ప్రారంభిస్తారు. అనంతరం 9.45 గంటలకు కూరాకుల గట్టు ప్రాంతంలో పట్టణ ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభిస్తారు. 10.30 గంటలకు జెడ్పీ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4 గంటలకు గుర్ల మండలం చింతలపేటలో గ్రామ సచివాలయం, ఆర్‌బీకే నూతన భవనాలను ప్రారంభిస్తారు.

నేడు మంత్రి నాగార్జున రాక

రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున శనివారం మధ్నాహ్నం జిల్లాకు వస్తున్నారు. మధ్యాహ్నం 2.15 గంటలకు నగరంలోని జెడ్పీ అతిథి గృహానికి చేరుకుంటారు. 4 గంటలకు డీఎస్‌డబ్ల్యూ ఈడీ, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా అంబేడ్కర్ గురుకులాల సమన్వయ అధికారులతో జెడ్పీ అతిథిగృహంలో సమావేశమవుతారు. సాయంత్రం 5.30 గంటల నుంచి 7 వరకు నగరంలోని ఎస్సీ లబ్ధిదారులకు మంజూరు చేసిన యూనిట్లను వారికి కేటాయించిన షాపింగ్ కాంప్లెక్సలను, సాంఘిక సంక్షేమ హాస్టళ్లను పరిశీలిస్తారు. సాయంత్రం 7 గంటలకు విశాఖకు బయలుదేరి వెళ్లనున్నారు.

రుణ సహకారం అందిస్తాం

- డీఆర్‌డీఏ పీడీ కల్యాణచక్రవర్తి



బుధరాయవలసలో ఇత్తడి పాత్రలను పరిశీలిస్తున్న పీడీ కల్యాణచక్రవర్తి

మెరకముడిదాం: ఇత్తడి పాత్రల తయారీదారులకు బ్యాంకు రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ ఎ.కల్యాణచక్రవర్తి తెలిపారు. మండలంలోని బుధరాయవలస గ్రామంలో ఇత్తడి వస్తువుల తయారీ విధానాన్ని శుక్రవారం పరిశీలించారు. లాభనష్టాలను తయారీదారులను అడిగి తెలుసుకున్నారు. రుణాలు అందజేయాలన్న వారి వినతిమేరకు గర్భాం ఏపీజీవీబీ నుంచి రుణ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీడీ సావిత్రి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ఎ.సీతారామయ్య, ఏపీఎం ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

వెంటాడుతున్న పులి భయం



వంజరంపేట పంట పొలాల్లో పులి అడుగులను గుర్తిస్తున్న అటవీశాఖ అధికారులు

బలిజిపేట/మెంటాడ: ఉమ్మడి జిల్లాల ప్రజలను పులి భయం వెంటాడుతోంది. బలిజిపేట మండలంలోని వంజరంపేట గ్రామ సరిహద్దులోని పంట పొలాల్లో పులి పాదముద్రలు గుర్తించిన రైతులు అటవీశాఖ అధికారులకు శుక్రవారం సమాచారం ఇచ్చారు. ఈ మేరకు అటవీ సిబ్బంది చేరుకుని పులి పాదముద్రల నమూనాలు సేకరించారు. వంజరంపేట ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఎఫ్ ఆర్ఓ త్రినాథ దండోరా వేయించారు. అలాగే, మెంటాడ మండలం ఇంగిలాపల్లిలో పులిసంచరిస్తోందన్న వార్తలతో ఆ గ్రామస్తులు అప్రమత్తమయ్యారు. గ్రామ పొలిమేరలో పహరా కాశారు.

శ్రావణ శోభితం

శ్రావణమాసం చివరి శుక్రవారం పూజలు జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి వివిధ అమ్మవార్ల ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. పుష్ప, గాజులు, కరెన్సీ, పసుపు కొమ్ముల అలంకరణలలో దర్శనమిచ్చిన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాలతో అభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు జరిపారు. రామతీర్థంలోని రామస్వామి ఆలయం, పైడితల్లి, కన్యకాపరమేశ్వరి, సంతోషిమాత ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. ఆధ్యాత్మిక పరిమళాలు వెల్లివిరిశాయి.

– విజయనగరం టౌన్/ నెల్లిమర్ల రూరల్/చీపురుపల్లి



తులసీదళాల అలంకరణలో చదురుగుడి పైడితల్లి అమ్మవారు



500 కిలోల పసుపు కొమ్ములతో సంతోషిమాత అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు



రూ.లక్ష విలువైన కరెన్సీ నోట్ల అలంకరణలో రామతీర్థంలోని మహాలక్ష్మి అమ్మవారు



గాజుల అలంకరణలో విజయనగరంలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారు



నిమ్మకాయల అలంకరణలో చీపురుపల్లిలోని కనకమహాలక్ష్మి అమ్మవారు



పైడితల్లి వనంగుడిలో మహిళా భక్తుల సామూహిక కుంకుమార్చన

పక్కాగా పంటల నమోదు



వ్యవసాయ సలహామండలి సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

- ప్రభుత్వ విధివిధానాలను పాటించాలి
- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం అర్బన్: ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా పంటల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వ్యవసాయ అధికారులకు సూచించారు. కొత్త నిబంధనల ప్రకారం అభ్యంతకరమైన భూముల్లో సాగు చేసిన పంటల వివరాలు నమోదు చేయొద్దన్నారు. దీనిపై తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న భూముల్లో సాగు చేసిన పంటలను ముందుగా నమోదు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన పథకానికి అనుసంధానం చేయనున్న దృష్ట్యా సెప్టెంబర్‌లోగా ఈ-క్రాప్ నమోదు, ఈకేవైసీలను పూర్తి చేయాలన్నారు. డీఏపీ సరఫరా తక్కువగా ఉన్నందున ప్రత్యామ్నాయ ఎరువులను ఎంపిక చేసుకునేలా రైతులకు సూచనలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి తారక రామారావుకు సూచించారు. వరి, మొక్క జొన్న పంటల స్థానంలో అరటి తోటల సాగును ప్రోత్సహించాలన్నారు. కలెక్టర్ సూర్య కుమారి మాట్లాడుతూ అదనపు ఎరువుల కోసం డీఓ లేఖరాయాలని మార్కుఫెడ్‌కు సూచించారు. ఎరువుల లభ్యత, ఈ క్రాప్ నమోదు నిబంధనలు ఆర్‌బీకే వరకూ చేరాలని, వ్యవసాయాధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎరువులు, సీహెచ్‌సీ రుణాలపై ఆడిట్ తప్పనిసరని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ ఇ.రఘురాజు, ఎమ్మెల్యే కంబాల జోగులు, జేసీ మయూర్ అశోక్, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ భావన, కమిటీ సభ్యులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

11న వ్యవసాయగణనకు జిల్లా కమిటీ ఏర్పాటు

వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా భూ కమతాల విస్తీర్ణం, పంటల సాగు, మహిళా రైతులు, కౌలు రైతులు, పంటల విధానం, ఎరువుల వినియోగం, విత్తనాలు, రుణ మంజూరు తదితర వివరాలను వ్యవసాయ గణనలో సేకరిస్తామని సీపీఓ పి.బాలాజీ తెలిపారు. దీనికోసం జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న ఈ కమిటీలో వ్యవసాయ, అనుబంధ శాఖలు, రెవెన్యూ శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. త్వరలో వ్యవసాయగణన జరుగుతుందన్నారు.



పాల్గొన్న జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు

సామాజిక పనులకు సచివాలయ నిధులు

- గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి
- చిట్టిగురువులు కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ
- ఆన్‌లైన్ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సూర్యకుమారి

విజయనగరం అర్బన్: అధికమంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చే సామాజిక పనులకే సచివాలయ నిధులను ఖర్చుచేయాలని కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. ప్రతీ సచివాలయానికి ప్రభుత్వం రూ.20 లక్షల నిధులు కేటాయించిందని, వీటితో ప్రజలకు గరిష్ట లబ్ధి చేకూర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర మండల స్థాయి అధికారులతో శుక్రవారం ఆన్‌లైన్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంపై ఆరా తీశారు. జిల్లాలో వలంటీర్ల హాజరు 50 శాతం దాటకపోవడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. పాఠశాలల పనులు, ఓటీఎస్ నగదు వసూళ్ల వివరాలను తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతి రోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణ ప్రగతిలో ఈ వారం విజయనగరం డివిజన్ వెనుకబడి ఉందన్నారు. నిర్మాణ సామగ్రి, నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. గృహనిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి వస్తుండడంపై సంతోషం వ్యక్తంచేశారు. చిట్టిగురువుల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. లేఅవుట్లలో 5 శాతం స్థలాన్ని ప్రభుత్వానికి కేటాయించాల్సి ఉందని, ఈ స్థలంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద పేదలకు ఇళ్లస్థలాలు మంజూరుచేయాలని ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో జేసీ మయూర్ అశోక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

త్వరలో విమానాశ్రయ నిర్మాణం

భోగాపురం: భోగాపురంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం కొద్దిరోజుల్లో అనుమతులు ఇవ్వనుందని, ఆ వెంటనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని కలెక్టర్ సూర్యకుమారి తెలిపారు. భోగాపురం తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. మండలంలో సాగుతున్న అభివృద్ధి పనులు, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విమానాశ్రయ నిర్మాణం కోసం భూసర్వే దాదాపు 99 శాతం పూర్తయిందన్నారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న 50 ఎకరాల వివాదం వారంరోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఆమె వెంట తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.



భోగాపురం రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్



మడ్డువలస ప్రాజెక్టు హెడ్‌భాగం

మడ్డువలసకు మహర్దశ

- సాంకేతిక మరమ్మతులకు రూ.1.81 కోట్లు మంజూరు

రాజాం/వంగర: వంగర మండలంలోని మడ్డువలస ప్రాజెక్టుకు మహర్దశ పట్టింది. ప్రాజెక్టు హెడ్ భాగంలో సాంకేతిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి 81లక్షల30వేలను మంజూరు చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 24వ తేదీన ప్రాజెక్టును సేఫ్టీటీమ్ సభ్యులు కె.సత్యనారాయణ, కేవీ కృష్ణారావు తదితరులు పరిశీలించారు. ప్రాజెక్టులోని 11 గేట్లలో రెండు ఎమర్జెన్సీ గేట్లు మోటార్ అనుసంధానంతో ఉన్నట్టు గుర్తించారు. 24,877 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్న ప్రాజెక్టు గేట్లు మరమ్మతులకు గురైనట్టు నిర్ధారించారు. 20 ఏళ్ల కిందట ఏర్పాటుచేసిన ప్రాజెక్టు షట్టర్లు లీకేజీ అయ్యాయని, రోప్‌లు, రబ్బరు సీల్స్ పాడయ్యాయని, అత్యవసరంగా రీప్లేస్‌మెంట్ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఇదే విషయాన్ని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులకు తెలియజేశారు. అధికారులు అందించిన నివేదిక వివరాలను ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు సీఎం జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేయడంతో నిధులు మంజూరు చేసినట్టు ప్రాజెక్టు ఈఈ హనుమంతు మన్మథరావు వెల్లడించారు. ఈ నిధులతో రోప్‌ల రీప్లేస్‌మెంట్, రబ్బర్‌సీల్స్ రిప్లేస్‌మెంట్, డామ్ సేఫ్టీ రిపేర్లు, షట్టర్లు రిప్లేస్‌మెంట్‌లతో పాటు సాంకేతిక సమస్యలను సరిచేస్తామని చెప్పారు. నిధులు మంజూరు చేయడంపై వంగర ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, కరణం సుదర్శనరావు తదితరులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నిధులు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అభినందనలు తెలిపారు.



సీఎంకు మడ్డువలస ప్రాజెక్టు పనుల నివేదికను అందజేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు (ఫైల్)

సీఎం రైతు పక్షపాతి

సీఎం జగన్‌మోహన్ రెడ్డి రైతు పక్షపాతి. సమస్య తెలియజేసిన వెంటనే నిధులు మంజూరుకు ఆదేశాలు జారీచేశారు. ప్రాజెక్టు మరమ్మతుల పనులు పూర్తయితే 30 ఏళ్ల వరకు ఎలాంటి సమస్యలు తలెత్తవు. గత టీడీపీ ప్రభుత్వం ప్రాజెక్టును పట్టించుకోలేదు. సమస్యను రైతులు తెలియజేసినా పెడచెవిన పెట్టింది.

– కంబాల జోగులు, ఎమ్మెల్యే, రాజాం

ఐదురోజుల పాటు వర్షాలు

కురుపాం: విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో శనివారం నుంచి ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని కురుపాం మండలం రస్తా కుంటుబాయి కృషివిజ్ఞాన కేంద్రం వాతావరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ స్రవంతి తెలిపారు. విశాఖపట్నంలోని భాతర వాతావరణ, తుఫాన్ హెచ్చరికల కేంద్రం సమాచారం అందించిందన్నారు. 27వ తేదీన 6 మిల్లీమీటర్లు, 28న 12 మి.మీ, 29న 15 మి.మీ, 30న 6 మి.మీ, 31న 1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు.

వేడుకగా ఆదిభట్ల జయంతి

- వెన్‌లాక్ లైబ్రరీలో విగ్రహానికి పూజలు
- టీటీడీ ఆవరణలో హరికథాగానాలాపన
- నేమాని వెంకట నాగలక్ష్మికి హరికథా చూడామణి బిరుదు ప్రదానం



నాగాలక్ష్మికి హరికథా చూడామణి బిరుదు ప్రదానం చేస్తున్న డిప్యూటీమేయర్, తదితరులు

విజయనగరం టౌన్: హరికథాపితామహుడు అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 158వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆదిభట్ల నారాయణదాసు ఆరాధనోత్సవ సంఘం ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు కానుకుర్తివారివీధిలో ఉన్న దాసు స్వగృహంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ర్యాలీగా వెన్‌లాక్ పార్కుకు చేరుకుని అక్కడ ఉన్న దాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాలలోనూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి టీటీడీ కల్యాణ మండపం ఆవరణలోని వేంకటేశ్వర భక్తమండలి వేదికపై హరికథా భాగవతార్‌లతో హరికథాగానాలాపన చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ.గోపాలరావు మాట్లాడుతూ సంగీత కళాశాల తొలి ప్రిన్సిపాల్‌గా, హరికథకు ఆద్యుడిగా చరిత్రకెక్కిన ఆదిభట్లను స్మరించుకోవడం మనందరి బాధ్యతని గుర్తుచేశారు. నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ తన గానామృతంతో భారత, భాగవత, రామాయణాలను రంగరించి ప్రజలను ఆధ్యాత్మికతవైపు తీసుకెళ్లిన రుషి ఆదిభట్ల నారాయణదాసు అని పేర్కొన్నారు. 1987 నుంచి ఏర్పాటైన ఈ సంస్థ నేటివరకూ నిరాటంకంగా ఉత్సవాలు నిర్వహిస్తూ, హరికథా భాగవతార్‌లను దాసుగారి పేరిట సత్కరిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కపిలేశ్వరపురంలోని సర్వారాయ హరికథా పాఠశాల ఉపాధ్యాయని నేమాని వెంకట నాగలక్ష్మి భాగవతారిణికి హరికథా చూడామణి బిరుదును ప్రదానం చేశారు. అనంతరం రూ.5వేలు నగదుపురస్కారం, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఆదిభట్ల ఆరాధనోత్సవ సంఘం ప్రతినిధులు పీవీ నరసింహరాజు, పువ్వాడ శ్రీహరి, దేవరాజు గోపాలకృష్ణ, ఈఆర్.సోమయాజులు, కాళ్ల నిర్మల, కాపుగంటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హరికథలు

ఆదిభట్ల జయంతిని పురస్కరించుకుని టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో ఏర్పాటుచేసిన హరికథా గానాలాపన ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. మండా వరలక్ష్మీ భాగవతారిణి చెప్పిన రుక్మిణీ సందేశం, ఆదిభట్ల రవి భాగవతార్ చెప్పిన రుక్మిణీ కల్యాణం, కాళ్ల నిర్మలా భాగవతారిణి చెప్పిన శ్రీరామ జననం ఆద్యంతం ఆహూతులను కట్టిపడేశాయి.



సంగీత కళాశాలలో ఆదిభట్ల విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సంఘ ప్రతినిధులు

క్లుప్తంగా

1న ఉపాధ్యాయులకు ప్రత్యేక స్పందన

విజయనగరం పూల్‌బాగ్‌: ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలకు సంబంధించి సెప్టెంబరు 1 కలెక్టరేట్‌లో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించేందుకు కలెక్టర్‌ ఆదేశాలు జారీ చేసినట్లు డీఈఓ కె వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఉపాధ్యాయులకు సంబంధించి ఏవైనా అర్జీలు ఉంటే ఆరోజు ఉదయం 10.30గంటల నుంచి జరగనున్న ప్రత్యేక గ్రీవెన్స్‌ సెల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫోన్‌ ద్వారా నమోదు కోసం 9490139595, 9491797443 నంబర్లను సంప్రదించాలని స్పష్టం చేశారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడి మృతి


మృతి చెందిన చెల్లన్నాయుడు

రేగిడి: మండల పరిధిలోని తోకలవలస గ్రామానికి చెందిన సిరిపురపు చెల్లన్నాయుడు (74) ద్విచక్ర వాహనం ఢీకొని మృతిచెందినట్లు ఏఎస్సై మన్మథరావు విలేకరులకు తెలిపారు. చెల్లన్నాయుడు ఈ నెల 25న సాయంత్రం పాలు పట్టుకుని లింగాలవలస వెళ్లి విక్రయించి తిరిగి స్వగ్రామం వస్తుండగా గ్రామ పొలిమేర్లలో ద్విచక్ర వాహనంతో ఎదురుగా వస్తున్న వ్యక్తి ఢీకొట్టాడు. దీంతో చెల్లన్నాయుడికి తీవ్ర గాయాలవడంతో 108 వాహనం సహాయంతో రాజాం ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారని ఏఎస్సై చెప్పారు. మృతునికి భార్య శ్యామల, కుమారులు అప్పలరాం, గౌరినాయుడు, లక్ష్మణరావు, కుమార్తె చెల్లమ్మలు ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో పడి యువతి..


చెరువులో పడి మృతి చెందిన వినీత

చీపురుపల్లి రూరల్‌(గరివిడి): గరివిడి మండలం గెడ్డపువలస గ్రామానికి చెందిన రెల్లి వినీత(19) చెరువులో పడి మృతి చెందినట్లు గరివిడి ఎస్సై బి.మురళి తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. వినీత 25వ తేదీన రాత్రి 12గంటల నుంచి కనిపించ లేదని, చుట్టు పక్కల ఎంత వెతికినా ఆచూకీ తెలియలేదని, 26వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో గెడ్డపువాని చెరువులో మరణించి ఉన్నట్లు మృతురాలు తండ్రి రెల్లి గోవింద్‌ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ మేరకు హెచ్‌సీ ఆర్‌.మధుసూదన రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇన్వర్టర్‌ పేలి ఇద్దరికి తీవ్రగాయాలు

లక్కవరపుకోట (కొత్తవలస): మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో జె.సత్యంనాయుడు ఇంట్లో శుక్రవారం సాయంత్రం ఇన్వర్టర్‌ పేలడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అకస్మాత్తుగా ఇన్వర్టర్‌ పేలడంతో పక్కనే ఉన్న సోఫాసెట్‌కు మంటలు వ్యాపించాయి. ఆ క్రమంలో మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించి జె.సరస్వతి తీవ్రంగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో సత్యంనాయుడు కూడా గాయాల పాలయ్యాడు. కుటుంబసభ్యులు, స్థానికులు అప్రమత్తమై క్షతగాత్రులను స్థానిక ప్రైవేట్‌ ఆస్పత్రికి తీసువెళ్లి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం తరలించారు.

తండ్రికి బాలిక అప్పగింత

లక్కవరపుకోట (కొత్తవలస): కొత్తవలస మండలం గనిసెట్టిపాలెం గ్రామానికి చెందిన బాలిక (17) ఈ నెల 24వ తేదీ ఉదయం ఇంటి నుంచి వెళ్లి పోయింది. దీంతో ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు సీఐ ఎస్‌.బాలసూర్యారావు కేసు నమోదు చేశారు. సదరు బాలిక శుక్రవారం ఎస్‌.కోట రైల్వేస్టేషన్‌ సమీపంలో గల పట్టాలపై అనుమానాస్పదంగా తిరుగుతుండగా రైల్వేపోలీసులు గుర్తించి వివరాలను సేకరించి కొత్తవలస పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఏఎస్సై ఏఎస్‌.ప్రకాష్‌ ఆధ్వర్యంలో సిబ్బంది బాలికను తీసుకువచ్చి తహసీల్దార్‌ ప్రసాద్‌ సమక్షంలో ఆమె తండ్రికి శుక్రవారం అప్పగించారు.

పెట్టుబడి తక్కువ.. ఆదాయం ఎక్కువ

- ఆయిల్‌పామ్‌ సాగు వైపు అడుగులు
- కూరగాయల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం
- ఉద్యాన బాట పడుతున్న రైతులు


తోటబడి సమావేశం నిర్వహిస్తున్న ఉద్యానశాఖ అధికారులు


కలెక్షన్‌ సెంటర్‌ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారులు

శృంగవరపుకోట: సంప్రదాయ పంటల నుంచి ఆర్థికంగా పురోగతి సాధించే దిశగా జిల్లాలోని రైతులు ఉద్యానబాట పడుతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చే ఉద్యానపంటల సాగు కోసం ఆలోచన చేస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో మెట్ట ప్రాంతాల్లోనే కాకుండా పల్లం భూముల్లో సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటల సాగుకు రైతాంగం ఆసక్తి కనబరుస్తున్నారు.

పథకాలతో సాయం...

సాగు రైతులను ప్రోత్సహించేలా రాష్ట్రీయ కృషి వికాస్‌ యోజన(ఆర్‌కేవీవై), మిషన్‌ ఫర్‌ ఇంటిగ్రేటెడ్‌ డెవలప్‌మెంట్‌ ఆఫ్‌ హార్టికల్చర్‌ (ఎంఐడీహెచ్‌)లో పండ్లతోటల పెంపకం, నేషనల్‌ మిషన్‌ ఆన్‌ ఎడిబుల్‌ అయిల్స్‌(ఎన్‌ఎంఈఓ)లో ఆయిల్‌పామ్‌ సాగు. హైబ్రిడ్‌ కూరగాయల సాగు పథకం, తోటబడి, శాశ్వత పందిళ్ల పథకం వంటి సాయంతో రైతాంగానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారులు పండ్లతోటలు, ఆయిల్‌పామ్‌ సాగు విస్తీర్ణం పెంచే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు.

ఆసక్తిగా ఆయిల్‌పామ్‌ సాగు

జిల్లాలో ఇప్పటికే 1100హెక్టార్లలో ఆయిల్‌పామ్‌ సాగవుతుండగా, ఈ ఏడాది మరో 700హెక్టార్లలో ఆయిల్‌పామ్‌ సాగు లక్ష్యంగా ఉద్యానవనశాఖాధికారులు నిర్ణయించారు. ఇప్పటికే 90హెక్టార్లలో ఆయిల్‌పామ్‌ ప్లాంటేషన్‌ పూర్తిచేసి, మరో 180హెక్టార్లు గుర్తించారు. దేశీయ విత్తనం నాటితే హెక్టారుకు రూ.21వేలు, ఇంపోర్టెడ్‌ సీడ్‌కు రూ.29వేలు ప్రభుత్వం ఇస్తోంది. ఆయిల్‌పామ్‌ మొక్కలను ఉద్యానవనశాఖ సరఫరా చేస్తోంది. ఆయిల్‌పామ్‌ సాగు రైతులకు తొలి నాలుగేళ్ల ఏడాదికి హెక్టారుకు రూ.5,250 చొప్పున రూ.21,000, ఆయిల్‌పామ్‌లో అంతర పంటల సాగుకు ఏడాదికి హెక్టార్‌కు రూ.5250 చొప్పున రూ.21000 ఇస్తారు. మినీ ట్రాక్టర్‌ను ట్రాలీతో రూ.2లక్షల సబ్సిడీపై అందిస్తారు. గెలల కోతకు, మట్టలు కట్‌ చేసేందుకు అవసరమైన యంత్రాలు సబ్సిడీపై అందిస్తారు.

పండ్లతోటలు పెంచేలా..

పండ్ల తోటల విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోంది. రాష్ట్రీయ కృషి వికాస్‌ యోజన పథకంలో మామిడి, జీడి, జామ, అరటి, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్‌ వంటి పండ్ల తోటల పెంపకానికి అవకాశం కల్పిస్తోంది. పండ్లతోటల పెంపకంలో హెక్టారుకు 40శాతం రాయితీ ఇస్తోంది. జామకు రూ.17,500, అరటికి రూ.30,739, మామిడికి రూ.7980, బొప్పాయికి రూ.18,497, జీడికి రూ.12,000, డ్రాగన్‌ఫ్రూట్‌కు రూ.30వేలు తొలి యేడాదిలో రాయితీగా ఇస్తోంది.

కూరగాయల సాగుకు ప్రోత్సాహం..

ఆహార ధాన్యాలతో పాటు కూరగాయలకు సైతం మార్కెట్‌లో మంచి డిమాండ్‌ ఉంది. ఈ డిమాండ్‌కు తగిన విధంగా రైతాంగానికి ఆర్థిక భరోసా ఇవ్వడం కోసం, ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. హైబ్రిడ్‌ కూరగాయలు సాగుచేసే రైతాంగానికి హెక్టారుకు రూ.20వేలు సబ్సిడీ ఇస్తారు. ఒక రైతుకు 5ఎకరాలకే సబ్సిడీ వర్తిస్తుంది. శాశ్వత పందిళ్ల పథకంలో సిమెంట్‌ పోల్స్‌ వేసి, పందిళ్లు వేసి తీగజాతి కూరగాయలు పండిస్తే ఎకరానికి రూ.1లక్ష సబ్సిడీ ఇస్తారు, ఒక రైతుకు గరిష్టంగా 2.50ఎకరాల వరకూ సబ్సిడీ వర్తిస్తుంది.

తోటబడితో ప్రోత్సాహం

ఉద్యానవనశాఖ ప్రస్తుతం తోటబడి కార్యక్రమంలో ఒకే చోట 25ఎకరాల విస్తీర్ణంలో మామిడి, జీడి, అరటి, కూరగాయల వంటి సాగు చేసే రైతులు 30 లేదా అంతకన్నా ఎక్కువ మంది ఉండాలి. వారంలో మంగళవారం అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ఇంటిగ్రేటెడ్‌ మేనేజ్‌మెంట్‌, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించడం, సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తారు.

ఉద్యాన పంటలతో మేలు



వ్యవసాయ పంటల కన్నా ఎక్కువ ఆదాయం సమకూర్చే ఉద్యాన పంటల సాగువైపు దృష్టి సారించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఉద్యాన ఉత్పత్తులకు డిమాండ్‌ బాగా ఉండడంతో గతం కన్నా ప్రస్తుతం రైతులు ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వ పరంగా వారికి రాయితీలు అందిస్తున్నాం. ఇంటి పంట సాగును ప్రోత్సహిస్తున్నాం. – పీవీఎస్‌వీ జమదగ్ని, జిల్లా ఉద్యానవన శాఖాధికారి.

సుజల స్రవంతి కాలువ నిర్మాణానికి సహకరించాలి


రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రత్యేక కలెక్టర్‌ సుదర్శనదొర

- రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం
- ప్రత్యేక భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్‌ బి.సుదర్శనదొర

లక్కవరపుకోట: పోలవరం ప్రాజెక్ట్‌ నుంచి సాగునీరు మళ్లించేందుకు ఉద్దేశించిన బాబుజగ్జీవన్‌రామ్‌ సుజల స్రవంతి కాలువ నిర్మాణానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని ప్రత్యేక భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్‌ బి.సుదర్శనదొర కోరారు. మండలంలోని లచ్చింపేట గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించి కాలువ నిర్మాణంలో భూములు కోల్పోనున్న రైతుల అభిప్రాయాలను సేకరించారు. ముందుగా రైతులు అల్లు గౌరినాయుడు, జెక్కాన సింహాద్రప్పడు, వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ మాకు జీవనాధారమైన కొద్దిపాటి భూముల ను కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామంలో ఎకరా భూమి సుమారు రూ.కోటి పైగా పలుకుతోందని తమకు అదే స్థాయిలో పరిహారం అందజేయాలని, లేకుంటే భూములను ఇచ్చేదిలేదని తెగేసిచెప్పారు. లేదంటే ఏ ప్రాంతమైనా పర్వాలేదు భూమికి భూమి ఇచ్చినా సమ్మతమేనని స్పష్టం చేశారు. అనంతరం ప్రత్యేక కలెక్టర్‌ సుదర్శనదొర మాట్లాడుతూ రైతులు కచ్చితంగా భూమి ఇవ్వాల్సిందేనని, భూములు ఇచ్చిన రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామన్నారు. గ్రామంలో సుమారు 78.25 ఎకరాల భూమి కాలువ నిర్మాణానికి అవసరమైనట్లు గుర్తించామని చెప్పారు. కొత్తవలస సబ్‌రిజిస్ట్రార్‌ కార్యాలయం పరిధిలో గడిచిన మూడు సంవత్సరాల్లో జరిగిన లావాదేవీలను సరాసరి చేసి మార్కెట్‌ విలువ ఆధారంగా రైతులకు పరిహారం అందజేస్తామన్నారు. గతంలో ప్రభుత్వం నిర్మించిన మడ్డువలస, వంశధార తదితర ప్రాజెక్టుల నిర్మాణాల్లో భూములు కోల్పోయిన రైతులకు అందించిన పరిహారం కన్నా మెరుగైన పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ టి.రామకృష్ణ, పోలవరం కాలువ డీఈ సీహెచ్‌.సుప్రజ, జేఈ సుహాసిని గ్రామ సర్పంచ్‌, ఉప సర్పంచ్‌లు భూమిరెడ్డి ఎర్రయ్యమ్మ, భూమిరెడ్డి నర్సింహమూర్తి, ఎంపీటీసీ భూమిరెడ్డి స్వామినాయుడు, సీఐటీయూ నాయకులు చల్లా జగన్‌ తదితరులు పాల్గొన్నారు.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్‌ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 438.00
విజయనగరం	రూ. 441.00
శ్రీకాకుళం	రూ. 441.00

బులియన్‌

విశాఖపట్నం

బంగారం(24సి. 10గ్రా.)	51,230–00
బంగారం(22సి. 10గ్రా.)	47,600–00
వెండి (కిలో)	60,700–00

చికెన్‌

బ్రాయిలర్‌

లైవ్‌	డ్రెస్‌డ్‌	స్కిన్‌లెస్‌
₹117	₹204	₹ 214

5.4 టన్నులప్లాస్టిక్‌ సీజ్‌

విజయనగరం రూరల్‌: జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ చేసిన సింగిల్‌ యూజ్‌ ప్లాస్టిక్‌ను జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు శుక్రవారం సీజ్‌ చేశారు. గత నెల 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సింగిల్‌ యూజ్‌ ప్లాస్టిక్‌ వస్తువులపై ప్రభుత్వం నిషేధం విధించింది. అయితే నిషేధం అమల్లో ఉన్నప్పటికీ పూసపాటిరేగ మండలం కుమిలి గ్రామంలో ఎంపీ పాలిమర్స్‌ కంపెనీలో సింగిల్‌ యూజ్‌ ప్లాస్టిక్‌ వస్తువుల తయారీకి నిల్వ చేసిన 3.73 టన్నుల ప్లాస్టిక్‌ను, అలాగే ఎల్‌.కోట మండలంలో గణపతి పాలిమర్స్‌ కంపెనీలో మరో 1.67 టన్నుల నిషేధిత ప్లాస్టిక్‌ను, వస్తువులను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ టి.సుదర్శనం తెలిపారు. గత నెల 1 నుంచి సింగిల్‌ యూజ్‌ ప్లాస్టిక్‌పై నిషేధం ఉన్నందున ప్లాస్టిక్‌ను వినియోగించరాదని ఆయన స్పష్టం చేశారు.

455 లీటర్ల సారా స్వాధీనం


స్వాధీనం చేసుకున్న సారాతో ఎస్‌ఈబీ సిబ్బంది

పార్వతీపురంటౌన్‌: పార్వతీపురం పురపాలకసంఘం పెద్దరెల్లివీధిలో ఎస్‌ఈబీ సిబ్బంది శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించి 455 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ సూపరింటెండెంట్‌ ఆర్‌.సుధాకర్‌ ఆధ్వర్యంలో మాట్లాడుతూ పార్వతీపురం ఎస్‌ఈబీ, టాస్క్‌ఫోర్స్‌, పోలీసులు కలిసి దాడులను నిర్వహించినట్లు చెప్పారు. దాడుల్లో సారా అమ్మకాలు, నిల్వలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టి 455 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని రాజాన సుహాసిని అనే మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. మరో ఐదుగురిపై కేసు నమోదు చేశామని, త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని తెలిపారు. పట్టణంలో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి సారా నియంత్రణకు కృషిచేస్తున్నామన్నారు. ప్రతినెలలో రెండు సార్లు ఒడిశా పోలీసుల సహాయంతో అంతర్‌రాష్ట్ర దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. దాడుల్లో ఎస్‌ఈబీ సీఐలు ఉపేంద్ర, గోపాలకృష్ణ, ఎస్సై రాజశేఖర్‌, పట్టణ, రూరల్‌ ఎస్సైలు సింహాచలం, ఫక్రుద్దీన్‌, సిబ్బంది పాల్గొన్నారు.

సారాతో వ్యక్తి అరెస్ట్‌

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని శిఖలబాయి గ్రామ పరిసరాల్లో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారు చేస్తున్న ఓ వ్యక్తి పట్టుబడినట్లు ఎల్విన్‌పేట ఎస్సై పి.షన్ముఖరావు తెలిపారు. ఈ దాడుల్లో సుమారు 40 లీటర్ల సారాతో పాటు సారా తయారీ కోసం ఉపయోగించే వస్తువులను కూడా స్వాధీనం చేసుకుని పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆయన వెంట పీసీలు శ్రీను,గణేష్‌ ఉన్నారు.


స్వాధీనం చేసుకున్న సారా, తయారీ వస్తువులతో ఎల్విన్‌పేట ఎస్సై, సిబ్బంది

200 సారా ప్యాకెట్లు స్వాధీనం

పాచిపెంట: మండలంలోని పెద్దవలస గ్రామానికి చెందని కళ్లికోట చిన్నారావు నుంచి 200 సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న ఎస్సై వెంకటరమణ తెలిపారు. గ్రామంలో సారా అమ్మకాలు చేపడుతున్నట్లు అందిన సమాచారం మేరకు శుక్రవారం దాడులు నిర్వహించి, ఆ వ్యక్తి నుంచి సారా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

పోలీసు స్టేషన్‌కు క్యూ కట్టిన చిట్టీ బాధితులు

- పోలీస్‌స్టేషన్‌కు క్యూ కట్టిన చిట్టీ బాధితులు


వీరఘట్టం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బాధితులు

వీరఘట్టం: చిట్టీల పేరుతో తమ కష్టార్జితాన్ని దోచుకుపోయిన వ్యాపారి నెల్లి శిమ్మినాయుడు పోలీసుల అదుపులో ఉన్నాడని శుక్రవారం సాక్షిలో వచ్చిన కథనంతో బాధితులంతా వీరఘట్టం పోలీస్‌ స్టేషన్‌కు క్యూ కట్టారు. ఎవరెవరు ఎంతెంత చిట్టీ కట్టారో వివరాలతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అడారు, పొట్లి, తెట్టంగి, పాలకొండ, నీలానగరం, ఎం.సింగుపురం ఇలా పలు గ్రామాలకు చెందిన 50 మందికి పైగా బాధితులు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మరో 15 నుంచి 20 మంది బాధితులు ఉండే అవకాశం ఉందని వారందరి దగ్గర సుమారు రూ.2 కోట్లు పైబడి చిట్టీల రూపంలో వ్యాపారి డబ్బులు వసూలు చేసినట్లు తెలుస్తోంది. శనివారం పూర్తి సమాచారం తెలిసే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు.

మత్స్యకారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మత్స్యశాఖ జిల్లా ఎ.డి తిరుపతయ్య


వంతరాంలో మత్స్యకారులతో మాట్లాడుతున్న తిరుపతయ్య

బలిజిపేట: మత్స్యకారుల నిమిత్తం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ జిల్లా ఎ.డి తిరుపతయ్య సూచించారు. మండలంలోని వంతరాం సొసైటీ పరిధిలో గల సంఘాలతో ఆయన శుక్రవారం వంతరాంలో సమావేశం నిర్వహించారు. మత్స్యకారుల సంక్షేమం నిమిత్తం పీఎంఎంఎస్‌వై పథకంలో టూ వీలర్స్‌, త్రీ వీలర్స్‌, మినీ ఫిష్‌ వెండింగ్‌ యూనిట్లు, ఆక్వాహబ్‌లు, ఫిష్‌ కియోస్క్‌ పథకాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు 60శాతం సబ్సిడీ, బీసీలకు 40శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డీఎఫ్‌సీఎస్‌ ఉపాధ్యక్షుడు డి.లక్ష్మణరావు, ఎఫ్‌డీఓ నాగమణి, జిల్లా సొసైటీ డైరెక్టర్‌ కె.వెంకటరావు, వంతరాం సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయకులు కీర్తిప్రియ, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌ 30కి లక్ష్మీపేట కేసు వాయిదా


కోర్టు ఆవరణలో పోలీసు బందోబస్తు

వంగర: మండల పరిధి లక్ష్మీపేట కేసు విచారణ సెప్టెంబర్‌ 30వ తేదీకి వాయిదా పడింది. శుక్రవారం ప్రత్యేక న్యాయస్థానంలో జిల్లా జడ్జి ఎం.శ్రీదేవి వర్చువల్‌ విధానంలో కేసు విచారణ చేపట్టారు. ఈ కేసులో 80 మంది నిందితులకు గాను గతంలో ఐదుగురు మృతిచెందగా 24 మంది గైర్హాజరయ్యారు. మిగిలిన 51 మంది కోర్టుకు హాజరయ్యారు. కోర్టు ఆవరణలో పోలీసు బందోబస్తు పటిష్టంగా నిర్వహించారు.

హైవేభూములు పరిశీలించిన ఆర్డీవో


బొడ్డవర వద్ద హైవే భూముల రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో సూర్యకళ

శృంగవరపుకోట: మండలంలోని బొడ్డవర నుంచి విజయనగరం వెళ్తున్న జాతీయ రహదారిలో భూములు పోతున్న గ్రామాలను ఆర్డీవో సూర్యకళ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి విస్తరణలో భూములు పోతున్న గ్రామాల రికార్డులు తనిఖీ చేశారు. ఎంత మేర భూములు కోల్పోతున్నారు. ఎంతమంది రైతులు ఉన్నారు. బొడ్డవరలో ఉన్న వివాదం, కిల్తంపాలెంలో జిందాల్‌ భూములు, ముషిడిపల్లిలో పి.డద్యాడి భూములను పరిశీలించారు. ఆయా భూములకు సంబంధించి ఉన్న అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. అభ్యంతరాలను కలెక్టర్‌ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆమె వెంట తహసీల్దార్‌ డి.శ్రీనివాసరావు ఇతర అధికారులు ఉన్నారు.

సమాచార సాంకేతిక సరళీకృతంతో ఉద్యోగావకాశాలు


ప్రధాన వక్తను సత్కరిస్తున్న సీతం ఇంజినీరింగ్‌ కళాశాల డైరెక్టర్‌ శశిభూ

విజయనగరం అర్బన్‌: సమాచార సాంకేతిక సరళీకృతం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటాయని మైక్రోసాఫ్ట్‌ బిజినెస్‌ యూనిట్‌లో ప్లాట్‌ ఫారమ్‌ టెక్నాలజీ హెడ్‌ విద్యాసాగర్‌ ఆల్తి అన్నారు. స్థానిక గాజులరేగ సీతం ఇంజినీరింగ్‌ కళాశాలలో కంప్యూటర్‌ సైన్స్‌ అండ్‌ ఇంజినీరింగ్‌ విభాగం ఆధ్వర్యంలో ×మైక్రోసాఫ్ట్‌ పవర్‌ ప్లాట్‌ ఫాంతో ఇన్ఫర్మేషన్‌ టెక్నాలజీని సరళీకృతం చేయడం€ అనే అంశంపై శుక్రవారం జరిగిన సదస్సుకు ఆయన ప్రధాన వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం గురించి, సాఫ్ట్‌వేర్‌ రోజురోజుకు ఎలా అప్‌గ్రేడ్‌ అవుతోందో వివరించారు. ప్రోగ్రామింగ్‌ లాంగ్వేజెస్‌, సాఫ్ట్‌వేర్‌ డెవలప్‌మెంట్‌లో డెవలపర్‌ల విధులు, డేటాబేస్‌ ఇంజినీర్‌ డేటా టేబుల్స్‌ సృష్టిస్తారని వివరించారు. అనంతరం ముఖ్యవక్తను కళాశాల డైరెక్టర్‌ శశిభూషణ రావు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ డీవీ రామ్మూర్తి, కంప్యూటర్‌ సైన్స్‌ ఇంజినీరింగ్‌ విభాగాధిపతి డాక్టర్‌ ఐ.శివరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల పోర్టల్‌లో నమోదు కావాలి

పార్వతీపురం: జాతీయ ఉపకార వేతన పరీక్షలో ఎంపికైన విద్యార్థులు నేషనల్‌ స్కాలర్‌షిప్‌ పోర్టల్‌లో ఆగస్టు 30వ తేదీలోగా నమోదు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైన ప్రతి విద్యార్థి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. స్కాలర్‌షిప్‌. జీఓవీ. ఇన్‌ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈఏడాది ఎంపికైన విద్యార్థులు ఫ్రెష్‌ రిజిస్ట్రేషన్‌ చేసుకోవడం ద్వారా మెబైల్‌లో వచ్చిన యూజర్‌ ఐడి, పాస్‌ వర్డ్‌ ద్వారా లాగిన్‌ అయ్యి అప్లికేషన్‌ను అప్‌లోడ్‌ చేయవచ్చని వివరించారు. రిజిస్ట్రేషన్‌లో ఆధార్‌ వివరాలు, తల్లి, తండ్రితో జాయింట్‌ అకౌంట్‌ ఉన్న బ్యాంక్‌ ఖాతా వివరాలు నమోదు చేయాలని సూచించారు. బ్యాంక్‌ ఖాతాకు విద్యార్థి ఆధార్‌ మాత్రమే అనుసంధానించాలని స్పష్టం చేశారు. విద్యార్థి వివరాలు మెరిట్‌ లిస్ట్‌లో ఉన్న విధంగా మాత్రమే ఆధార్‌, బ్యాంక్‌ ఖాతాలలో ఉండాలని పేర్కొన్నారు. ఉపకార వేతనాలకు ఎంపికైన ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.12 వేలు బ్యాంక్‌ ఖాతాలో జమ అవుతుందని చెప్పారు. విద్యార్థి వివరాలలో దిద్దుబాట్లు ఉంటే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని, విద్యార్థి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్‌ కార్డ్‌, అంగవైకల్యం ఉన్నవారు అంగవైకల్య ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. నవంబరు 2018, 2019, ఫిబ్రవరి 2020 సంవత్సరాలలో ఈ పరీక్ష రాసి ఎంపికై పోర్టల్‌లో రిజిస్టర్‌ చేసుకున్న విద్యార్థులు ఈ సంవత్సరం రెన్యువల్‌ చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు అప్‌లోడ్‌ చేసిన ఫ్రెష్‌, రెన్యువల్‌ అప్లికేషన్‌ను సంబంధిత పాఠశాల, కళాశాల నోడల్‌ ఆఫీసర్‌ లాగిన్‌ ద్వారా వెరిఫై చేయించి, తదుపరి జిల్లా విద్యాశాఖాధికారి లాగిన్‌ ద్వారా వెరిఫై చేయించుకోవాలని వివరించారు. సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎంపికైన ప్రతి విద్యార్థి 30వ తేదీ లోపు నేషనల్‌ స్కాలర్‌షిప్‌ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకునేందుకు సహకరించాలని ఆదేశించారు.

క్లుప్తంగా

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం..



బాలుడి తల్లికి నగదు అందజేస్తున్న యువత

నెల్లిమర్ల రూరల్: మండలంలోని తంగుడుబిల్లికి చెందిన 12 ఏళ్ల బాలుడు సారిపల్లి గౌతమ్ బ్రెయిన్ ట్యూమర్‌తో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రామానికి చెందిన యువత దాతల నంచి విరాళాలు సేకరించారు. ఇలా సేకరించిన 1.70 లక్షల రూపాయలను శుక్రవారం విశాఖకు వెళ్లి ఆస్పత్రిలో ఉన్న బాలుడి తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో చందక మన్మధరావు, ఎస్ఎస్ నాయుడు, మాధవరావు, నాని, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి..



మాట్లాడుతున్న డీఆర్‌ఓ గణపతిరావు

విజయనగరం అర్బన్: సంతకవిటి మండలం మామిడిపల్లి పెద్ద చెరువులో ఆక్రమణలను తొలగించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదేశించారు. స్థానికులు స్పందనలో తెలియజేసిన ఫిర్యాదు నేపథ్యంలో కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించానని తెలిపారు. పెద్దచెరువులో ఆక్రమణలను తొలగించాలని తహసీల్దార్ ఎ.సులోచనారాణిని ఆదేశించారు.

బయోమెట్రిక్ పరికరాల పంపిణీ



పంచాయతీ కార్యదర్శులకు స్టార్టెక్ యంత్రాలను అందిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: మండలంలోని 13 గ్రామ సచివాలయాలకు అవసరమైన స్టార్టెక్ (వేలిముద్ర బయోమెట్రిక్) యంత్రాలను ఎంపీపీ మామిడి అప్పలనాయుడు చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం అందజేశారు. గతంలో గ్రామ వలంటీర్లకు అందజేసిన బయోమెట్రిక్ యంత్రాల్లో కొన్ని పాడవ్వడంతో వాటి స్థానంలో మంజూరైన 60 యంత్రాలను ఎంపీపీ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్‌డీ డి.తిరుపతినాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉద్యమిద్దాం..



సమావేశంలో మాట్లాడుతున్న టీవీ రమణ

విజయనగరం ఫూల్‌బాగ్: ఉద్యోగ భద్రత, కనీస వేతనాల అమలు కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ రమణ పిలుపునిచ్చారు. గ్రీన్ అంబాసిడర్ల ప్రథమ జిల్లా మహాసభ శుక్రవారం స్థానిక కేఎల్‌పురంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి. సూర్యనారాయణ, వి. లక్ష్మి, బి. శ్రీను, గ్రీన్ అంబాసిడర్ల నాయకులు డి. శ్రీను, బి. సీత, వై. రమణ, తదితరులు పాల్గొన్నారు.

వారణాసికి రైలు సౌకర్యం కల్పించాలి



రైల్వే జోనల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న శ్రీరాములునాయుడు

నెల్లిమర్ల రూరల్: విశాఖ నుంచి వారణాసికి (కాశీ)కు రైలు సౌకర్యం కల్పించాలని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహామండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు కోరారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. రైల్వే అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన సమావేశంలో శ్రీరాములునాయుడు పలు సమస్యలను లేవనెత్తారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులకు అందుబాటులో ఉండే విశాఖ రైల్వే స్టేషన్ నుంచి వారణాసికి ప్రత్యేక రైలును ఏర్పాటు చేయాలని జోనల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు.

యువతి అదృశ్యం

భోగాపురం: మండలంలోని రాజాపులోవ గ్రామానికి చెందిన యువతి అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్సై యు.మహేష్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె ఇంతవరకు ఇంటికి రాకపోవడంతో యువతి తల్లి కనకల సత్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

● ఆకస్మిక తనిఖీ ..



సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్ సూర్యకుమారి

బొలిపల్లి సచివాలయాన్ని కలెక్టర్ ఎ. సూర్యకుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్పందనకు వచ్చే ఫిర్యాదులపై ఆరా తీశారు. సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. జగనన్న కాలనీల నిర్మాణం, వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌పై సిబ్బందితో చర్చించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలను సందర్శించారు. ఆమె వెంట తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, ఎంపీడీఓ బంగారయ్య, సర్పంచ్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. భోగాపురం రూరల్

● పరిశీలన..

పట్టణంలోని నెహ్రూ యువకేంద్రం ఆవరణంలో నూతనంగా నిర్మించిన రెడ్‌క్రాస్ భవనంలోకి కంటోన్మెంట్ గణేష్ కోవెల వద్ద ఉన్న రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌ను మార్పు చేయనున్నారు. ఈ నేపథ్యంలో మెట్టుపల్లి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ (హైదరాబాద్) శ్రీధర్, విజయనగరం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కె. ఇందిరాభారతి నూతన భవనాన్ని శుక్రవారం పరిశీలించారు. వారి వెంట రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు కె. సత్యం, కార్యదర్శి టి. రామారావు, ట్రెజరర్ సీహెచ్.వేణుగోపాలరెడ్డి, గౌరి, తదితరులు పాల్గొన్నారు. – విజయనగరం ఫోర్ట్



బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు చేయనున్న భవనాన్ని పరిశీలిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, ఇందిరభారతి

● సూచనలు..



కోమటిచెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోలగట్ల, కమిషనర్

నగరంలోని 42వ డివిజన్ అయ్యన్నపేటలో ఉన్న కోమటి చెరువును ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి శుక్రవారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రజలకు అవసరమైన పనులు చేపడుతూ ఎమ్మెల్యే కోలగట్ల మెరుగైన పాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు సైలాడ సత్యనారాయణ, పిన్నింటి సూర్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు, ఈఈ కె. శ్రీనివాసరావు, కార్పొరేటర్ పిన్నింటి కళావతి, దూబే, తమ్ము, లంక మహేష్ పాల్గొన్నారు. – విజయనగరం

మదర్ థెరీసా సేవలు ఆదర్శం



పేదలకు చీరలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

● ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం రూరల్: మదర్ థెరీసా సేవలు ప్రపంచానికే ఆదర్శమని ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మదర్‌థెరీసా జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కేంద్రాస్పత్రిలో థెరీసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆమె సేవలను ఆదర్శంగా తీసుకుని 30 ఏళ్లుగా థెరీసా క్లబ్ అందిస్తున్న సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు థెరీసా క్లబ్ చేపట్టడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. కేంద్రాస్పత్రిలో థెరిసా క్లబ్ చేస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కోలగట్ల రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. అనంతరం 200 మంది పేదలకు చీరలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ జి. నాగభూషణరావు, సూపరింటెండెంట్ సీతారామరాజు, డాక్టర్ వీఎస్ ప్రసాద్, కార్పొరేటర్లు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, ఎస్‌వీఎన్ శ్రీనివాస్‌రావు, థెరీసా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శంకరరావు, కోస్, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ విజయశంకర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన..

● ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 15వ డివిజన్ పరిధి రాజారావు మేడ పరిసర ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే, తదితరులపై పూలవర్షం కురిపించి, ఘన స్వాగతం పలికారు. కోలగట్ల వారి వీధిలో ప్రధాన కాలువ పాడవ్వడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే ఇంజినీరింగ్ అధికారులను పిలిచి కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల తీరును వివరిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డ్ బలపరచాలని కోరారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు అమలు తీరుతో పాటు స్థానిక సమస్యలను కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ అల్లు చాణక్య మాట్లాడుతూ, తమ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగిందన్నారు. మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డ్ శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతీదేవి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు చిట్టి, గుణ, గౌరి, రామకృష్ణ, శివప్రసాద్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా ఈ క్రాప్



పేరాపురంలో ఈక్రాప్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ జెడి తారకరామారావు, ఎ.డి నాగభూషణరావు, తదితరులు

పూసపాటిరేగ: ఈ క్రాప్ నమోదును సమర్థవంతంగా నిర్వహించాలని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ వి.తారకరామారావు అన్నారు. మండలంలోని పేరాపురంలో వరి పంటకు సంబంధించి శుక్రవారం ఈ క్రాప్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ క్రాప్ నమోదుతో ఉచిత పంటల బీమా, సున్నా వడ్డీ రుణాలు, పంటలు కొనుగోళ్లు, రైతుభరోసా, కనీస మద్దతుధర, ప్రకృతి విపత్తు సహాయంతో పాటు రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఇప్పటికే 25 శాతం వరకు ఈ క్రాప్ బుకింగ్ జరిగిందన్నారు. వ్యవసాయశాఖ ఎ.డి నాగభూషణరావు మాట్లాడుతూ, ఈ క్రాప్ బుకింగ్ పక్కాగా జరుగుతోందని చెప్పారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బంది జాయింట్ అజమాయిషీతో చేస్తున్న ఈక్రాప్ సర్వేకి రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.నీలిమ, పేరాపురం, వెంపడాం సర్పంచ్‌లు రౌతు శ్రీరామ్మూర్తి, పిన్నింటి కుమార్, మాజీ సర్పంచ్ బొంతు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

● ఇంటర్మీడియట్ బోర్డ్ రిటైర్డ్ కమిషనర్ చక్రపాణి



చక్రపాణిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

నెల్లిమర్ల: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని ఇంటర్మీడియట్ బోర్డ్ రిటైర్డ్ కమిషనర్ డి. చక్రపాణి అన్నారు. స్థానిక సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సివిల్ సర్వీసెస్‌పై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ స్థాయి నుంచి అన్ని సబ్జెక్ట్‌లతో పాటు సమకాలీన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. సివిల్స్ లక్ష్యంగా పెట్టుకున్న వారు రోజుకు కనీసం 12 నుంచి 16 గంటల పాటు శ్రమిస్తే సాధించడం సులువవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఇప్పట్నుంచే లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని సూచించారు. నాగార్జున యూనివర్సిటీ రిటైర్డ్ వైస్ చాన్సలర్ బాల మోహన్ దాస్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ విశ్వనాథం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల తరఫున చక్రపాణి, తదితరులను సత్కరించారు. ప్రిన్సిపాల్ ఎం. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ పీఓలు ఎస్. రమణ, ఎల్. సంధ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్‌లో శనివారం నిర్వహించతలపెట్టిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొంటారని కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలో రూ.98 లక్షలతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు రూ.20 లక్షల వ్యయంతో కొత్తపేట కుమ్మరివీధి మున్సిపల్ స్కూల్‌లో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

భోగాపురం: మండల కేంద్రంలోని అప్పన్నపేట కూడలి వద్ద తనిఖీలు చేపట్టగా ఇద్దరు యువకుల నుంచి 23 మద్యం బాటీళ్లు స్వా. దీనం చేసుకున్నట్లు ఎస్సై యు.మహేష్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టగా భోగాపురం నుంచి ద్విచక్ర వాహనాలపై వస్తున్న పిట్ట లక్ష్మణ్, వనుం రాంబాబు వద్ద మద్యం సీసాలు పట్టుబడ్డాయన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రధాన కాలువకు మరమ్మతులు

భోగాపురం రూరల్: మండలంలోని కొత్త చెరుకుపల్లిలో రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ సమీపంలో ఉన్న ప్రధాన కాలువ మట్టితో కూరుకుపోయింది. దీంతో వాడుక నీరు మంచినీటి పైపులైను సమీపంలో నిల్వ ఉండిపోవడంతో తాగునీరు కలుషితమవుతోంది. ఈ విషయాన్ని సచివాలయ సిబ్బందికి తెలియజేయగా.. శుక్రవారం మరమ్మతులు చేపట్టారు.

ఎంపీపీపై దాడి సరికాదు

విజయనగరం: చిత్తూరు జిల్లా కుప్పం ఎంపీపీ అశ్వినిపై దాడి చేయడాన్ని లోకల్ గవర్నమెంట్స్ చాంబర్ జాతీయ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటన నేపథ్యంలో తన కార్యాలయంలో ఉన్న ఎంపీపీపై టీడీపీ శ్రేణులు రాళ్లతో దాడి చేయడం సరికాదన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాములోరి సేవలో జిల్లా జడ్జి



హోమంలో పాల్గొన్న జిల్లా జడ్జి సాయి కల్యాణ్ చక్రవర్తి దంపతులు

నెల్లిమర్ల రూరల్: రామతీర్థంలోని రామస్వామి దేవస్థానాన్ని జిల్లా జడ్జి సాయి కల్యాణ్ చక్రవర్తి శుక్రవారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణ కుంభంతో శాస్త్రోక్తంగా ఆహ్వానించారు. యాగశాలలో నిర్వహించిన ప్రత్యేక హోమాల్లో జడ్జి దంపతులు పాల్గొన్నారు. అనంతరం సీతారామస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఈఓ ప్రసాదరావు పాల్గొన్నారు.

రామతీర్థంలో వైభవంగా సహస్ర దీపాలంకరణ



దీపాలను వెలిగిస్తున్న భక్తులు

నెల్లిమర్ల రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలో సహస్ర దీపాలంకరణ సేవ శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సీతా రామచంద్ర స్వామిని నూతన పట్టువస్త్రాలతో సుందరంగా అలంకరించి తూర్పు రాజగోపురం వద్దనున్న ప్రాంగాణ వేదికపై ఆశీనులు చేశారు. అనంతరం దీపాలంకరణ చేపట్టారు.

ప్రేమ సమాజానికి విరాళం



నారాయణమూర్తిని సత్కరిస్తున్న ప్రేమసమాజం అధ్యక్షుడు బీఎస్ఆర్.మూర్తి, తదితరులు

విజయనగరం టౌన్: ప్రేమసమాజంలో ఆశ్రయం పొందుతున్న వయోజనులకు కోసం పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు జి. నారాయణమూర్తి లక్ష రూపాయలను శుక్రవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమసమాజం అధ్యక్షుడు డాక్టర్ బీఎస్సార్ మూర్తి మాట్లాడుతూ, వయోజనుల సేవలో ప్రతి ఒక్కరూ పునీతులు కావాలన్నారు. కార్యక్రమంలో ప్రేమసమాజం పాలకమండలి కార్యదర్శి పెద్దింటి అప్పారావు, కోశాధికారి బలివాడ అప్పారావు, ప్రతినిధులు దేవరాజు గోపాలకృష్ణ , సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ స్పందన

● డీఎల్‌డీఓ జీఎస్ నిర్మలాదేవి



నెల్లిమర్ల: సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ నిర్మలాదేవి

నెల్లిమర్ల: సచివాలయ కార్యదర్శులు ప్రతిరోజూ స్పందన (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమం నిర్వహించాలని డీఎల్‌డీఓ జీఎస్ నిర్మలాదేవి ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్పందనలో వచ్చే ఫిర్యాదులను అదేరోజు ఆన్‌లైన్ చేయడంతో పాటు వీలైనంత త్వరలో పరిష్కరించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల కోసం వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ–సర్వీస్‌లకు సంబంధించిన నగదును పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు ఖాతాల్లో జమ చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆదేశించిన విధంగా 104 సేవలను సచివాలయాలు, వెల్‌నెస్ కేంద్రాల్లో అందించే విధంగా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ జి. గిరిబాల, ఈఓపీఆర్‌డీ హెచ్. భానోజీరావు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పూర్తి చేయాలి

డెంకాడ: ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీఎల్‌డీఓ జీఎస్ నిర్మలాదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ సచివాలయ భవనాలు, వెల్‌నెస్ సెంటర్లు, ఆర్‌బీకేల నిర్మాణాలు పలు గ్రామాల్లో వివిధ దశల్లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు సూచించారు. ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అనుగుణంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, ఎంపీడీఓ డీడీ స్వరూపారాణి, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఇండియన్ దళిత క్రిస్టియన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు ప్రసాదరావు



మాట్లాడుతున్న వరప్రసాదరావు

విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను జిల్లాలోని పాస్టర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ దళిత క్రిస్టియన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు పెరికే వరప్రసాదరావు సూచించారు. శుక్రవారం స్థానిక అలకానంద కాలనీలో ఉన్న సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాస్టర్లకు గౌరవ వేతనంగా 5 వేల రూపాయలు నేరుగా వారి అకౌంట్లలో జమ చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు పి.ప్రేమానందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ చీఫ్ పెట్రాన్స్ ఓబుల్‌రెడ్డి, రాపాక సుధాకర్, బిషప్ ఎం.పాల్సన్, పాస్టర్ నికోడమస్, రెవరెండ్ జయప్రకాష్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి



మాట్లాడుతున్న ఎస్సై మహేష్

భోగాపురం: వినాయక చవితి మంటపాలు, మైక్ సెట్టింగ్స్ ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్సై యు. మహేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 31న వినాయక చవితిని భక్తులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మంటపాలు గ్రామ పంచాయతీ స్థలం పరిధిలో ఏర్పాటు చేస్తే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి తప్పనిసరిగా విద్యుత్ శాఖ అనుమతితో పాటు రూట్, కమిటీ వివరాల్ని పోలీసు శాఖకు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై తవుడు, మహిళ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన మూగజీవాల మాంసాన్నే విక్రయించాలి

● కార్పొరేషన్ ప్రజారోగ్య అధికారి సత్యనారాయణ



రౌతు వీధిలో మేకల కబేళాను పరిశీలిస్తున్న కార్పొరేషన్ ప్రజారోగ్యాధికారి, తదితరులు

విజయనగరం: ఆరోగ్యవంతమైన గొర్రెలు, మేకల మాంసాన్ని మాత్రమే విక్రయించాలని కార్పొరేషన్ ప్రజారోగ్య అధికారి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు రౌతు వీధిలో ఉన్న మేకల కబేళా వద్ద ఆయన మాట్లాడుతూ, కబేళా ఆధునీకరణ పనులు త్వరలోనే చేపడతామన్నారు. అలాగే కణపాక ప్రాంతంలో రూ. 70 లక్షలతో ఆధునిక కబేళా నిర్మిస్తామని చెప్పారు. మాంసం విక్రయదారులు ఇక నుంచి తప్పనిసరిగా జంతువధ శాలల్లో డాక్టర్లతో ధృవీకరించి ముద్ర వేసిన గొర్రెలు, మేకల మాంసాన్నే విక్రయించాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శేఖర్, మాంసం విక్రయదారులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదుతో అధిక ప్రయోజనాలు



పినతాడివాడలో పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి టీవీ రామారావు

డెంకాడ:

ఈ – పంట నమోదుతో అనేక ప్రయోజనాలు ఉంటాయని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు అన్నారు. మండలంలోని పినతాడివాడ గ్రామంలో ఈ–పంట నమోదు ప్రక్రియను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పంటలను తప్పనిసరిగా ఈ–పంట యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ నాగభూషణం, ఏఓ నిర్మల, సర్పంచ్ లెంక లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు విజినిగిరి అచ్చుంనాయుడు, మాజీ సర్పంచ్ పల్లె భాస్కరరావు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అలక్ నారాయణ జయంతి

డెంకాడ: మాన్సాస్ వ్యవస్థాపకుడు మహారాజ్ అలక్ నారాయణ్ గజపతిరాజ్ 120వ జయంతిని చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అలక్ నారాయణ్ విగ్రహానికి కళాశాల ప్రిన్సిపాల్, మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కేవీఎల్ రాజు, అధ్యాపకులు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన రక్తదానశిబిరంలో 61 యూనిట్ల రక్తం సేకరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వైఎంసీ శేఖర్, డీన్స్ ఎస్. మోహన్‌కుమార్, ఎన్.షణ్ముఖరావు, పీఓ కేఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం..



బాలుడి తల్లికి నగదు అందజేస్తున్న యువత

నెల్లిమర్ల రూరల్: మండలంలోని తంగుడుబిల్లికి చెందిన 12 ఏళ్ల బాలుడు సారిపల్లి గౌతమ్ బ్రెయిన్ ట్యూమర్‌తో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రామానికి చెందిన యువత దాతల నంచి విరాళాలు సేకరించారు. ఇలా సేకరించిన 1.70 లక్షల రూపాయలను శుక్రవారం విశాఖకు వెళ్లి ఆస్పత్రిలో ఉన్న బాలుడి తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమంలో చందక మన్మధరావు, ఎస్ఎస్ నాయుడు, మాధవరావు, నాని, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి..



మాట్లాడుతున్న డీఆర్‌ఓ గణపతిరావు

విజయనగరం అర్బన్: సంతకవిటి మండలం మామిడిపల్లి పెద్ద చెరువులో ఆక్రమణలను తొలగించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదేశించారు. స్థానికులు స్పందనలో తెలియజేసిన ఫిర్యాదు నేపథ్యంలో కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించానని తెలిపారు. పెద్దచెరువులో ఆక్రమణలను తొలగించాలని తహసీల్దార్ ఎ.సులోచనారాణిని ఆదేశించారు.

బయోమెట్రిక్ పరికరాల పంపిణీ



పంచాయతీ కార్యదర్శులకు స్ట్రాటెక్ యంత్రాలను అందిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: మండలంలోని 13 గ్రామ సచివాలయాలకు అవసరమైన స్ట్రాటెక్ (వేలిముద్ర బయోమెట్రిక్) యంత్రాలను ఎంపీపీ మామిడి అప్పలనాయుడు చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం అందజేశారు. గతంలో గ్రామ వలంటీర్లకు అందజేసిన బయోమెట్రిక్ యంత్రాల్లో కొన్ని పాడవ్వడంతో వాటి స్థానంలో మంజూరైన 60 యంత్రాలను ఎంపీపీ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్‌డీ డి.తిరుపతినాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉద్యమిద్దాం..



సమావేశంలో మాట్లాడుతున్న టీవీ రమణ

విజయనగరం ఫూల్‌బాగ్: ఉద్యోగ భద్రత, కనీస వేతనాల అమలు కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ రమణ పిలుపునిచ్చారు. గ్రీన్ అంబాసిడర్ల ప్రథమ జిల్లా మహాసభ శుక్రవారం స్థానిక కేఎల్‌పురంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి. సూర్యనారాయణ, వి. లక్ష్మి, బి. శ్రీను, గ్రీన్ అంబాసిడర్ల నాయకులు డి. శ్రీను, బి. సీత, వై. రమణ, తదితరులు పాల్గొన్నారు.

వారణాసికి రైలు సౌకర్యం కల్పించాలి



రైల్వే జోనల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న శ్రీరాములునాయుడు

నెల్లిమర్ల రూరల్: విశాఖ నుంచి వారణాసికి (కాశీ)కు రైలు సౌకర్యం కల్పించాలని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సలహామండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు కోరారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. రైల్వే అభివృద్ధి కార్యక్రమాలపై జరిగిన సమావేశంలో శ్రీరాములునాయుడు పలు సమస్యలను లేవనెత్తారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులకు అందుబాటులో ఉండే విశాఖ రైల్వే స్టేషన్ నుంచి వారణాసికి ప్రత్యేక రైలును ఏర్పాటు చేయాలని జోనల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.

యువతి అదృశ్యం

భోగాపురం: మండలంలోని రాజాపులోవ గ్రామానికి చెందిన యువతి అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్సై యు.మహేష్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె ఇంతవరకు ఇంటికి రాకపోవడంతో యవతి తల్లి కనకల సత్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

● ఆకస్మిక తనిఖీ ..



సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్ సూర్యకుమారి

బొలివల్లి సచివాలయాన్ని కలెక్టర్ ఎ. సూర్యకుమారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్పందనకు వచ్చే ఫిర్యాదులపై ఆరా తీశారు. సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. జగనన్న కాలనీల నిర్మాణం, వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌పై సిబ్బందితో చర్చించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలను సందర్శించారు. ఆమె వెంట తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, ఎంపీడీఓ బంగారయ్య, సర్పంచ్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. భోగాపురం రూరల్

● పరిశీలన..

పట్టణంలోని నెహ్రూ యువకేంద్రం ఆవరణంలో నూతనంగా నిర్మించిన రెడ్‌క్రాస్ భవనంలోకి కంటోన్మెంట్ గణేష్ కోవెల వద్ద ఉన్న రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌ను మార్పు చేయనున్నారు. ఈ నేపథ్యంలో మెట్టపల్లి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ (హైదరాబాద్) శ్రీధర్, విజయనగరం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కె. ఇందిరాభారతి నూతన భవనాన్ని శుక్రవారం పరిశీలించారు. వారి వెంట రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు కె. సత్యం, కార్యదర్శి టి. రామారావు, ట్రెజరర్ సీహెచ్.వేణుగోపాలరెడ్డి, గౌరి, తదితరులు పాల్గొన్నారు. – విజయనగరం ఫోర్ట్



బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటు చేయనున్న భవనాన్ని పరిశీలిస్తున్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, ఇందిరభారతి

● సూచనలు..



కోమటిచెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోలగట్ల, కమిషనర్

నగరంలోని 42వ డివిజన్ అయ్యన్నపేటలో ఉన్న కోమటి చెరువును ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి శుక్రవారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రజలకు అవసరమైన పనులు చేపడుతూ ఎమ్మెల్యే కోలగట్ల మెరుగైన పాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు సైలాడ సత్యనారాయణ, పిన్నింటి సూర్యనారాయణ అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, ఈఈ కె. శ్రీనివాసరావు, కార్పొరేటర్ పిన్నింటి కళావతి, దూబే, తమ్ము, లంక మహేష్ పాల్గొన్నారు. – విజయనగరం

మదర్ థెరీసా సేవలు ఆదర్శం



పేదలకు చీరలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

● ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం రూరల్: మదర్ థెరీసా సేవలు ప్రపంచానికే ఆదర్శమని ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మదర్‌థెరీసా జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక కేంద్రాస్పత్రిలో థెరీసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆమె సేవలను ఆదర్శంగా తీసుకుని 30 ఏళ్లుగా థెరీసా క్లబ్ అందిస్తున్న సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమలు థెరీసా క్లబ్ చేపట్టడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. కేంద్రాస్పత్రిలో థెరిసా క్లబ్ చేస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కోలగట్ల రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. అనంతరం 200 మంది పేదలకు చీరలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ జి. నాగభూషణరావు, సూపరింటెండెంట్ సీతారామరాజు, డాక్టర్ వీఎస్ ప్రసాద్, కార్పొరేటర్లు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, ఎస్‌వీఎస్ శ్రీనివాస్‌రావు, థెరీసా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శంకరరావు, కోస్, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ విజయశంకర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన..

● ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని 15వ డివిజన్ పరిధి రాజారావు మేడ పరిసర ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే, తదితరులపై పూలవర్షం కురిపించి, ఘన స్వాగతం పలికారు. కోలగట్ల వారి వీధిలో ప్రధాన కాలువ పాడవ్వడంతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే ఇంజినీరింగ్ అధికారులను పిలిచి కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల తీరును వివరిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బలపరచాలని కోరారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు అమలు తీరుతో పాటు స్థానిక సమస్యలను కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ అల్లు చాణక్య మాట్లాడుతూ, తమ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగిందన్నారు. మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి శాసనసభ్యుడిగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేవతీదేవి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు చిట్టి, గుణ, గౌరి, రామకృష్ణ, శివప్రసాద్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా ఈ క్రాప్



పేరాపురంలో ఈక్రాప్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ జె.డి తారకరామారావు, ఎ.డి నాగభూషణరావు, తదితరులు

పూసపాటిరేగ: ఈ క్రాప్ నమోదును సమర్థవంతంగా నిర్వహించాలని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ వి.తారకరామారావు అన్నారు. మండలంలోని పేరాపురంలో వరి పంటకు సంబంధించి శుక్రవారం ఈ క్రాప్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ క్రాప్ నమోదుతో ఉచిత పంటల బీమా, సున్నా వడ్డీ రుణాలు, పంటలు కొనుగోళ్లు, రైతుభరోసా, కనీస మద్దతుధర, ప్రకృతి విపత్తు సహాయంతో పాటు రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఇప్పటికే 25 శాతం వరకు ఈ క్రాప్ బుకింగ్ జరిగిందన్నారు. వ్యవసాయశాఖ ఎ.డి నాగభూషణరావు మాట్లాడుతూ, ఈ క్రాప్ బుకింగ్ పక్కాగా జరుగుతోందని చెప్పారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బంది జాయింట్ అజమాయిషీతో చేస్తున్న ఈక్రాప్ సర్వేకి రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.నీలిమ, పేరాపురం, వెంపడాం సర్పంచ్‌లు రౌతు శ్రీరామ్మూర్తి, పిన్నింటి కుమార్, మాజీ సర్పంచ్ బొంతు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

● ఇంటర్మీడియట్ బోర్డ్ రిటైర్డ్ కమిషనర్ చక్రపాణి



చక్రపాణిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

నెల్లిమర్ల: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని ఇంటర్మీడియట్ బోర్డ్ రిటైర్డ్ కమిషనర్ డి. చక్రపాణి అన్నారు. స్థానిక సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సివిల్ సర్వీసెస్‌పై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ స్థాయి నుంచి అన్ని సబ్జెక్టులతో పాటు సమకాలీన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. సివిల్స్ లక్ష్యంగా పెట్టుకున్న వారు రోజుకు కనీసం 12 నుంచి 16 గంటల పాటు శ్రమిస్తే సాధించడం సులువవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఇప్పట్నుంచే లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని సూచించారు. నాగార్జున యూనివర్సిటీ రిటైర్డ్ వైస్ చాన్సలర్ బాల మోహన్ దాస్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ విశ్వనాథం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల తరఫున చక్రపాణి, తదితరులను సత్కరించారు. ప్రిన్సిపాల్ ఎం. సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ పీఓలు ఎస్. రమణ, ఎల్. సంధ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్‌లో శనివారం నిర్వహించతలపెట్టిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొంటారని కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలో రూ.98 లక్షలతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు రూ.20 లక్షల వ్యయంతో కొత్తపేట కుమ్మరివీధి మున్సిపల్ స్కూల్‌లో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

భోగాపురం: మండల కేంద్రంలోని అప్పన్నపేట కూడలి వద్ద తనిఖీలు చేపట్టగా ఇద్దరు యువకుల నుంచి 23 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై యు.మహేశ్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టగా భోగాపురం నుంచి ద్విచక్ర వాహనాలపై వస్తున్న పిట్ట లక్ష్మణ్, వనుం రాంబాబు వద్ద మద్యం సీసాలు పట్టుబడ్డాయన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రధాన కాలువకు మరమ్మతులు

భోగాపురం రూరల్: మండలంలోని కొత్త చెరుకుపల్లిలో రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ సమీపంలో ఉన్న ప్రధాన కాలువ మట్టితో కూరుకుపోయింది. దీంతో వాడుక నీరు మంచి నీటి పైపులైను సమీపంలో నిల్వ ఉండిపోవడంతో తాగునీరు కలుషితమవుతోంది. ఈ విషయాన్ని సచివాలయ సిబ్బందికి తెలియజేయగా.. శుక్రవారం మరమ్మతులు చేపట్టారు.

ఎంపీపీపై దాడి సరికాదు

విజయనగరం: చిత్తూరు జిల్లా కుప్పం ఎంపీపీ అశ్వినిపై దాడి చేయడాన్ని లోకల్ గవర్నమెంట్స్ చాంబర్ జాతీయ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటన నేపథ్యంలో తన కార్యాలయంలో ఉన్న ఎంపీపీపై టీడీపీ శ్రేణులు రాళ్లతో దాడి చేయడం సరికాదన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాములోరి సేవలో జిల్లా జడ్జి



హోమంలో పాల్గొన్న జిల్లా జడ్జి సాయి కల్యాణ్ చక్రవర్తి దంపతులు

నెల్లిమర్ల రూరల్: రామతీర్థంలోని రామస్వామి దేవస్థానాన్ని జిల్లా జడ్జి సాయి కల్యాణ్ చక్రవర్తి శుక్రవారం కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణ కుంభంతో శాస్త్రోక్తంగా ఆహ్వానించారు. యాగశాలలో నిర్వహించిన ప్రత్యేక హోమాల్లో జడ్జి దంపతులు పాల్గొన్నారు. అనంతరం సీతారామస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఈఓ ప్రసాదరావు పాల్గొన్నారు.

రామతీర్థంలో వైభవంగా సహస్ర దీపాలంకరణ



దీపాలను వెలిగిస్తున్న భక్తులు

నెల్లిమర్ల రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలో సహస్ర దీపాలంకరణ సేవ శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సీతా రామచంద్ర స్వామిని నూతన పట్టువస్త్రాలతో సుందరంగా అలంకరించి తూర్పు రాజగోపురం వద్దనున్న ప్రాంగణ వేదికపై ఆశీనులు చేశారు. అనంతరం దీపాలంకరణ చేపట్టారు.

ప్రేమ సమాజానికి విరాళం



నారాయణమూర్తిని సత్కరిస్తున్న ప్రేమసమాజం అధ్యక్షుడు బీఎస్ఆర్.మూర్తి, తదితరులు

విజయనగరం టౌన్: ప్రేమసమాజంలో ఆశ్రయం పొందుతున్న వయోజనులకు కోసం పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు జి. నారాయణమూర్తి లక్ష రూపాయలను శుక్రవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమసమాజం అధ్యక్షుడు డాక్టర్ బీఎస్సార్ మూర్తి మాట్లాడుతూ, వయోజనుల సేవలో ప్రతి ఒక్కరూ పునీతులు కావాలన్నారు. కార్యక్రమంలో ప్రేమసమాజం పాలకమండలి కార్యదర్శి పెద్దింటి అప్పారావు, కోశాధికారి బలివాడ అప్పారావు, ప్రతినిధులు దేవరాజు గోపాలకృష్ణ , సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ స్పందన

● డీఎల్‌డీఓ జీఎస్ నిర్మలాదేవి



నెల్లిమర్ల: సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ నిర్మలాదేవి

నెల్లిమర్ల: సచివాలయ కార్యదర్శులు ప్రతిరోజూ స్పందన (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమం నిర్వహించాలని డీఎల్‌డీఓ జీఎస్ నిర్మలాదేవి ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్పందనలో వచ్చే ఫిర్యాదులను అదేరోజు ఆన్‌లైన్ చేయడంతో పాటు వీలైనంత త్వరలో పరిష్కరించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల కోసం వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ–సర్వీస్‌లకు సంబంధించిన నగదును పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు ఖాతాల్లో జమ చేయాలని సూచించారు. ప్రభుత్వం ఆదేశించిన విధంగా 104 సేవలను సచివాలయాలు, వెల్‌నెస్ కేంద్రాల్లో అందించే విధంగా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ జి. గిరిబాల, ఈఓపీఆర్‌డీ హెచ్. భానోజీరావు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పూర్తి చేయాలి

డెంకాడ: ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీఎల్‌డీఓ జీఎస్ నిర్మలాదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ సచివాలయ భవనాలు, వెల్‌నెస్ సెంటర్లు, ఆర్‌బీకేల నిర్మాణాలు పలు గ్రామాల్లో వివిధ దశల్లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు సూచించారు. ముఖ్యమంత్రి ఆశయ సాధనకు అనుగుణంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, ఎంపీడీఓ డీడీ స్వరూపారాణి, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఇండియన్ దళిత క్రిస్టియన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు ప్రసాదరావు



మాట్లాడుతున్న వరప్రసాదరావు

విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను జిల్లాలోని పాస్టర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ దళిత క్రిస్టియన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు పెరికే వరప్రసాదరావు సూచించారు. శుక్రవారం స్థానిక అలకానంద కాలనీలో ఉన్న సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాస్టర్లకు గౌరవ వేతనంగా 5 వేల రూపాయలు నేరుగా వారి అకౌంట్లలో జమ చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు పి.ప్రేమానందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏబీసీ చీఫ్ పెట్రాన్స్ ఓబులేరెడ్డి, రాపాక సుధాకర్, బిషప్ ఎం.పాల్సన్, పాస్టర్ నికోడమస్, రెవరెండ్ జయప్రకాష్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి



మాట్లాడుతున్న ఎస్సై మహేష్

భోగాపురం: వినాయక చవితి మంటపాలు, మైక్ సెట్టింగ్స్ ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్సై యు. మహేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 31న వినాయక చవితిని భక్తులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మంటపాలు గ్రామ పంచాయతీ స్థలం పరిధిలో ఏర్పాటు చేస్తే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి తప్పనిసరిగా విద్యుత్ శాఖ అనుమతితో పాటు రూట్, కమిటీ వివరాల్ని పోలీసు శాఖకు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై తవుడు, మహిళ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన మూగజీవాల మాంసాన్నే విక్రయించాలి

● కార్పొరేషన్ ప్రజారోగ్య అధికారి సత్యనారాయణ



రౌతు వీధిలో మేకల కబేళాను పరిశీలిస్తున్న కార్పొరేషన్ ప్రజారోగ్యాధికారి, తదితరులు

విజయనగరం: ఆరోగ్యవంతమైన గొర్రెలు, మేకల మాంసాన్ని మాత్రమే విక్రయించాలని కార్పొరేషన్ ప్రజారోగ్య అధికారి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు రౌతు వీధిలో ఉన్న మేకల కబేళా వద్ద ఆయన మాట్లాడుతూ, కబేళా ఆధునీకరణ పనులు త్వరలోనే చేపడతామన్నారు. అలాగే కణపాక ప్రాంతంలో రూ. 70 లక్షలతో ఆధునిక కబేళా నిర్మిస్తామని చెప్పారు. మాంసం విక్రయదారులు ఇక నుంచి తప్పనిసరిగా జంతువధ శాలల్లో డాక్టర్లతో ధృవీకరించి ముద్ర వేసిన గొర్రెలు, మేకల మాంసాన్నే విక్రయించాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శేఖర్, మాంసం విక్రయదారులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదుతో అధిక ప్రయోజనాలు



పినతాడివాడలో పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి టీవీ రామారావు

డెంకాడ:

ఈ – పంట నమోదుతో అనేక ప్రయోజనాలు ఉంటాయని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు అన్నారు. మండలంలోని పినతాడివాడ గ్రామంలో ఈ–పంట నమోదు ప్రక్రియను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పంటలను తప్పనిసరిగా ఈ–పంట యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ నాగభూషణం, ఏఓ నిర్మల, సర్పంచ్ లెంక లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు విజినిగిరి అచ్చెంనాయుడు, మాజీ సర్పంచ్ పల్లె భాస్కరరావు, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అలక్ నారాయణ జయంతి

డెంకాడ: మాన్సాస్ వ్యవస్థాపకుడు మహారాజ్ అలక్ నారాయణ్ గజపతిరాజ్ 120వ జయంతిని చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అలక్ నారాయణ్ విగ్రహానికి కళాశాల ప్రిన్సిపాల్, మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కేవీఎల్ రాజు, అధ్యాపకులు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన రక్తదానశిబిరంలో 61 యూనిట్ల రక్తం సేకరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వైఎంసీ శేఖర్, డీన్స్ ఎస్. మోహన్‌కుమార్, ఎన్.షణ్ముఖరావు, పీఓ కేవీఎస్ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.